కోటలో ఆరోగ్య శాఖ స్టాల్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ సత్యశారద

వరంగల్ తహసీల్దార్ ఇక్బాల్‌కు ఏఈఆర్‌వోగా అవార్డు అందజేస్తున్న కలెక్టర్

భీలావరంగల్: శివనగర్‌లో జెండా ఎగురవేస్తున్న మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

వరంగల్: బల్దియా కార్యాలయ ఆవరణలో జాతీయ జెండాకు వందనం చేస్తున్న మేయర్, కమిషనర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు

కరీమాబాద్: పదో బెటాలియన్‌లో నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న కమాండెంట్ రాంప్రకాశ్, సిబ్బంది, విద్యార్థులు

మురిసిన మువ్వన్నెల జెండా

- జిల్లావ్యాప్తంగా గణతంత్ర వేడుకలు
- కోటలో జాతీయ జెండాను ఆవిష్కరించిన కలెక్టర్ సత్యశారద
- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

నల్లబెల్లి: మండలకేంద్రంలో జెండా వందనం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

నర్సంపేట: ఆర్డీవో కార్యాలయంలో గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న ఆర్డీవో ఉమారాణి, అధికారులు

వర్ధన్నపేట: జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం చేస్తున్న ఎమ్మెల్యే నాగరాజు

చెన్నారావుపేట: మండల పరిషత్ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న ఎంపీడీవో శ్రీవాణి

ఖానాపురం: తహసీల్దార్ కార్యాలయంలో..

రాయపర్తి: తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద జెండా వందనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నెక్కొండ: సొసైటీ కార్యాలయంలో..

దుగ్గొండి: తహసీల్దార్ కార్యాలయంలో..

సంగెం: తహసీల్దార్ కార్యాలయంలో..

ఖిలావరంగల్, జనవరి 26: జిల్లావ్యాప్తంగా ఆదివారం మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఇందులో భాగంగా ఖిలావరంగల్‌లోని ఖుష్ మహల్ మైదానంలో 76వ గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను కలెక్టర్ సత్య శారద ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జిల్లాలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రసంగించారు.

10,956 మంది నుంచి సన్నధాన్యం కొనుగోలు

జిల్లాలో 10,956 మంది రైతుల నుంచి సన్నరకం ధాన్యం కొనుగోలు చేసి రూ. 500 బోనస్ చెల్లించామన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో ఏడాదిలో కనీసం 20 రోజులు ఉపాధిహామీ పనులు చేసి, భూమి లేని కూలీలను గ్రామసభల ద్వారా గుర్తించామన్నారు. మొదటి విడతలో సొంత స్థలాలు ఉన్న 10,500 మంది నిరుపేదలను గుర్తించామన్నారు. ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న 2,33,779 కుటుంబాల సర్వేను పూర్తి చేశామన్నారు. అర్హులకు రేషన్ కార్డులు అందజేస్తామన్నారు. మహాలక్ష్మి పథకంలో జిల్లాలో 31.20 మంది మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేశారన్నారు. గ్యాస్ సబ్సిడీ పథకంలో జిల్లాలో 3,90,422 సిలిండర్లను సరఫరా చేసి లబ్ధిదారుల ఖాతాల్లో రూ. 11.43 కోట్ల నగదు జమ చేసినట్లు చెప్పారు. గృహజ్యోతి పథకంలో జిల్లాలో ఇప్పటి వరకు 1,22,994 కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందస్తున్నట్లు చెప్పారు. అలాగే, వ్యవసాయ బావులు, నాయీబ్రాహ్మణులు, రజకుల కుల వృత్తి కోసం ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు వివరించారు. జిల్లాలో ఆరోగ్యశ్రీ పథకం కింద రూ. 48 కోట్ల పైచిలుకు నిధులు ఖర్చు చేసి, 12,529 మందికి వైద్య చికిత్స అందించామన్నారు. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా జిల్లాలో 9,013 మహిళా సభ్యులతో రూ. 94 కోట్ల పెట్టుబడి పెట్టించి, చిరువ్యాపారాలు చేయిస్తున్నట్లు వివరించారు. బ్యాంకు లింకేజీ ద్వారా 4976 స్వశక్తి మహిళా సంఘాలకు రూ. 420 కోట్లు, స్త్రీనిధి ద్వారా 698 సంఘాల సభ్యులకు రూ. 15 కోట్లు, చేయూత పెన్షన్ పథకం ద్వారా దివ్యాంగ, వితంతు, కల్లుగీత, బీడీ కార్మికులు, చేనేత, ఒంటరి మహిళ, ఫైలేరియా, డయాలసిస్, వృద్ధులకు ప్రతి నెలా రూ. 29.12 కోట్లు పంపిణీ చేస్తున్నట్లు వెల్లడించారు. జిల్లాలోని ప్రాథమిక, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఎంజీఎంహెచ్, సీకేఎం, కంటి ఆసుపత్రి, వర్ధన్నపేట, నర్సంపేట, ఆరోగ్య ఉప కేంద్రాలు, బస్తీ దవాఖానలు, పల్లె దవాఖాల ద్వారా నిత్యం 4 లక్షల మందికి వైద్య సేవలు అందిస్తున్నామని చెప్పారు. ఎస్సారెస్పీ కాకతీయ కాల్వ ద్వారా వానకాలం, యాసంగి సీజన్‌లో స్టేజ్-1, స్టేజ్-2 ద్వారా 72,140 ఎకరాలు, చిన్న నీటి పారుదల శాఖ ద్వారా 815 చెరువుల కింద 65,695 ఎకరాలకు సాగు నీరు అందించామన్నారు.

రూ. 14.85 కోట్లతో చెక్ డ్యామ్‌ల నిర్మాణం

జిల్లాలో రూ. 14.85 కోట్లతో చెక్ డ్యామ్‌లు నిర్మించామన్నారు. 452 పాఠశాలల్లో రూ. 17.90 కోట్లుతో మౌలిక వసతులు కల్పించామన్నారు. భూ భారతి రెవెన్యూ చట్టం ప్రభుత్వం ప్రవేశపెట్టి పెండింగ్‌లో ఉన్న 54 వేల దరఖాసతులను పరిష్కరించామన్నారు. అలాగే, కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కుకు విదేశీ పెట్టుబడులను ఆకర్షించేందుకు గ్రీన్‌జోన్, కేఎంటీపీలో గ్రీన్ కవర్ పెంచడానికి ఓఆర్ఆర్ రోడ్ల కనెక్టివిటీ తదితర పనుల కోసం రూ. 179 కోట్లు కేటాయించినట్లు చెప్పారు. టెక్స్‌టైల్ పార్కు కింద భూమిని కోల్పోయిన వారికి ఇండ్ల స్థలంతోపాటు 863 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశామన్నారు. అలాగే, మామునూరు ఎయిర్‌పోర్టు పునరుద్ధరణకు ప్రభుత్వం రూ. 205 కోట్లు విడుదల చేసిందన్నారు. వరంగల్ నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కోసం ప్రభుత్వం రూ. 4,170 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. మత్స్య శాఖ ద్వారా ఈ ఆర్థిక సంవత్సరం 7,762 టన్నుల చేపలు, 235 టన్నుల రొయ్యలు ఉత్పత్తి చేశామన్నారు.

1264 ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగు

ఉద్యాన శాఖ ద్వారా ఈ ఏడాది 3600 ఎకరాల్లో ఆయిల్‌పామ్ తోటలు పెంచడం లక్ష్యం కాగా, ఇప్పటి వరకు 485 మంది రైతులను ఎంపిక చేసి 1264 ఎకరాల్లో మొక్కలు నాటించామని కలెక్టర్ అన్నారు. పశు సంవర్ధక, పంచాయతీరాజ్, ఆర్అండ్‌బీ శాఖలతో పాటు జీడబ్ల్యూఎంసీ చేపట్టిన పనుల పురోగతిపై కలెక్టర్ వివరించారు. జిల్లా అభివృద్ధికి సహకరిస్తున్న అన్ని వర్గాల వారికి కలెక్టర్ ధన్యవాదాలు తెలిపారు. అనంతరం జిల్లాలో గుర్తించిన 292 మంది ఉత్తమ ఉద్యోగులకు సత్యశారద ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఖుష్‌మహల్ ప్రాంగణంలో నిర్వహించిన విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు సభికులను అలరించాయి. కార్యక్రమంలో ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, మేయర్ గుండు సుధారాణి, గ్రేటర్ వరంగల్ కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే, ఈస్ట్ జోన్ డీసీపీ రవీందర్, జోన్‌లోని ఏసీపీలు నందిరాంనాయక్, సతీశ్‌బాబు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

వాడవాడలా వేడుకలు

ఖిలావరంగల్/గిర్మాజీపేట/పోచమ్మమైదాన్/కరీమాబాద్/వరంగల్‌చౌరస్తా: వరంగల్ నగరంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థలు, కార్యాలయాలు, వ్యాపార కేంద్రాలు, పార్టీ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేసి స్వీట్లు పంపిణీ చేశారు. శివనగర్‌లోని సీపీఐ కార్యాయలయలో జిల్లా సహాయ కార్యదర్శి బాషుమియా, 35వ డివిజన్‌లో కార్పొరేటర్ సోమిశెట్టి ప్రవీణ్, 37వ డివిజన్‌లో కార్పొరేటర్ వేల్పుగొండ సువర్ణ, 38వ డివిజన్‌లో కార్పొరేటర్ బైరబోయిన ఉమ, 17వ డివిజన్‌లోని విలీన గ్రామాల్లో కార్పొరేటర్ గద్దె బాబు జాతీయ జెండాను ఆవిష్కరించారు. శివనగర్‌లోని నాలుగు జెండాల వద్ద జాతీయ జెండాను తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఆవిష్కరించారు. వరంగల్ 28వ డివిజన్ వరంగల్ చౌరస్తాలో కార్పొరేటర్ గందె కల్పన, 33వ డివిజన్‌లో కార్పొరేటర్ ఎం.అరుణ, 25వ డివిజన్‌లో కార్పొరేటర్ బస్వరాజు శిరీష, డీఈవో కార్యాలయంలో డీఈవో జ్ఞానేశ్వర్, డీఎంహెచ్‌వో కార్యాలయంలో డీఎంహెచ్‌వో సాంబశివరావు, ఇంతెజార్‌గంజ్ పోలీస్‌స్టేషన్‌లో సీఐ ఎం ఏ షుకూర్, స్టేషన్‌రోడ్‌లోని విశ్వేశ్వర సంస్కృతాంధ్ర డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ సోనబోయిన సతీశ్ జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. అనంతరం వీల్‌చైర్ క్రికెట్, బాస్కెట్‌బాల్ రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ కనబర్చిన దివ్యాంగ విద్యార్థిని అభినందించారు. అంతేకాకుండా మాజీ మేయర్, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడే గుండా ప్రకాశ్‌రావు వరంగల్ ఆర్యవైశ్య భవన్ కార్యాలయం వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. వరంగల్ కొత్తవాడ, కాశీబుగ్గలో ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, డీసీసీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, కార్పొరేటర్ గుండేటి నరేంద్రకుమార్, గోరంటల రాజు, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఎండీ ఇక్బాల్, మర్రి వెంకటయ్య కాలనీ, తోట మైదానం, పోచమ్మమైదాన్ ప్రాంతాల్లో కార్పొరేటర్ బస్వరాజు కుమారస్వామి, కొత్తవాడలో మాజీ కార్పొరేటర్ యెలగం లీలావతి సత్యనారాయణ, దేశాయిపేటలో కార్పొరేటర్ కావటి కవితా రాజు, ఎల్‌బీ నగర్, మోమిన్‌పురలో కార్పొరేటర్ పుర్ఖాన్, కొత్తవాడ 80 ఫీట్ల రోడ్డులో బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు, కాశీబుగ్గలోని అర్బన్ కో ఆపరేటివ్ బ్యాంకులో చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్‌రావు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. వరంగల్ 32, 39, 40, 41, 42, 43 డివిజన్లలో కార్పొరేటర్లు పల్లం పద్మ, సిద్దం రాజు, మరుపల్ల రవి, పోశాల పద్మ, గుండు చందన, ఈదురు అరుణ జెండాలు ఎగురవేశారు. రంగశాయిపేటలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ జెండా ఆవిష్కరించారు. అనంతరం పండ్ల పంపిణీ చేశారు. వరంగల్ 36వ డివిజన్ చింతల్ డివిజన్ కార్యాలయంలో డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీమ్ మసూద్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. 27వ డివిజన్ హెడ్ పోస్టాఫీస్ సెంటర్‌లో ఆటో యూనియన్ నాయకుల ఆధ్వర్యంలో కార్పొరేటర్ జెండా ఆవిష్కరించారు. అలాగే, కేఎంసీ, సూపర్ స్పెషాలిటీ, ఎంజీఎం, సీకేఎం దవాఖానల్లో వైద్యాధికారులు జాతీయ పతాకాలను ఎగురవేశారు. అలాగే, జిల్లా మార్వాడీ సమాజ్ ప్రతినిధులు రాజేశ్ ఉపాధ్యాయ్, అభిషేక్ నాగ్ల ఆధ్వర్యంలో యువకులు తిరంగా ర్యాలీ నిర్వహించారు.

బల్దియాలో గణతంత్ర వేడుకలు

వరంగల్: వరంగల్ నగరంలోని కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో 76వ గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ గుండు సుధారాణితో కలిసి కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే జాతీయ జెండా ఎగురవేశారు. అనంతరం బల్దియాలో అత్యుత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ప్రసంసాపత్రాలు అందజేశారు. వివిధ క్రీడల్లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీమ్, కార్పొరేటర్లు దేవరకొండ విజయలక్ష్మి, పల్లం పద్మ, ముష్కమల్ల అరుణ, గుండు చందన, తేజస్వి, అరుణకుమారి, బస్వరాజు శిరీష, ఇమ్మడి లోహిత, మరుపల్ల రవి, దిడ్డి కుమారస్వామి, నల్లా స్వరూపారాణి, చింతాకుల అనిల్‌కుమార్, జన్ను షిభారాణి, అరుణ విక్టరీ, జీడబ్ల్యూఎంసీ అధికారులు పాల్గొన్నారు.

అంబరాన్నంటేలా...

నర్సంపేట/వర్ధన్నపేట/చెన్నారావుపేట/ఖానాపురం/రాయపర్తి: నర్సంపేట పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి జాతీయ జెండా ఆవిష్కరించారు. రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో ఆర్డీవో ఉమారాణి, కోర్టులో సీనియర్ సివిల్ జడ్జి ఏ ప్రదీప్, ఏసీపీ కార్యాలయంలో ఏసీపీ కిరణ్‌కుమార్, పోలీస్‌స్టేషన్‌లో నర్సంపేట టౌన్ సీఐ రమణమూర్తి, మున్సిపల్ కార్యాలయంలో కమిషన్ ఈ జోనా, ఏడీఏ కార్యాలయంలో ఏడీఏ కేతిడి దామోదర్‌రెడ్డి, ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ దివ్వెల మోహన్‌దాస్, టీవీవీపీలో డాక్టర్ నర్సింహస్వామి, ఆర్టీసీ డిపోలో మేనేజర్ ప్రసూనలక్ష్మి, వ్యవసాయ మార్కెట్‌లో ఉన్నత శ్రేణి కార్యదర్శి గుగులోత్ రెడ్యానాయక్, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఇన్‌చార్జి సబ్ రిజిస్ట్రర్ హసన్‌తోపాటు వివిధ రాజకీయ పార్టీల కార్యాలయాల్లో మండలాధ్యక్షులు త్రివర్ణ పతాకాలను ఆవిష్కరించారు. అలాగే, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రాజేశ్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనివాసరావు, ఐకేపీ కార్యాలయంలో ఏపీఎం మహేందర్, జడ్పీహెచ్ఎస్‌లో ఎంఈవో సారయ్య, బీఆర్ఎస్ కార్యాలయంలో పార్టీ మండల అధక్షుడు నామాల సత్యనారాయణ జెండాలు ఆవిష్కరించారు. వర్ధన్నపేటలోని క్యాంపు కార్యాలయం, మున్సిపల్ కార్యాలయంలో ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు జాతీయ జెండాలు ఆవిష్కరించారు. అలాగే, వర్ధన్నపేట ఏఎంసీలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని హమాలీలకు దుస్తులు అందించారు. కాగా, పట్టణంలోని ఏరియా ఆసుపత్రిలో జాతీయ జెండాను ఆవిష్కరించేందుకు తడబడ్డారు. సూపరింటెండెంట్ రామ్మూరి జెండాను ఆవిష్కరించేందుకు పైకి ఎత్తిన తర్వాత మళ్లీ జెండాను కిందకు దింపి సరిచేసి ఎగురవేశారు. జెండా ఆవిష్కరణ కాకముందే ఆసుపత్రి సిబ్బంది జాతీయ గీతాన్ని ఆలపించడంతో పలువురు విస్మయానికి గురయ్యారు. చెన్నారావుపేట తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఫణికుమార్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శ్రీవాణి, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై రాజేశ్‌రెడ్డి, అమీనాబాద్ పీఏసీఎస్‌లో చైర్మన్ మురహరి రవితోపాటు పలు ప్రాంతాల్లో త్రివర్ణ పతాకాలను ఎగురవేశారు. ఖానాపురం పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై రఘుపతి, తహసీల్ కార్యాలయంలో తహసీల్దార్ కిరణ్‌కుమార్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సునీల్‌కుమార్, ఎమ్మార్సీ కార్యాలయంలో ఎంఈవో శ్రీదేవి, ఐకేపీ కార్యాలయంలో ఏపీఎం సుధాకర్, మండలవ్యాప్తంగా జీపీల్లో కార్యదర్శులు, సొసైటీ కార్యాలయంలో ఓడీసీఎంఎస్ చైర్మన్ రామస్వామి జాతీయ జెండాలు ఎగురవేశారు. రాయపర్తి తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో కిషన్‌నాయక్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై శ్రవణ్‌కుమార్, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ జయకుమారి, సాంఘిక సంక్షేమ గురుకులంలో ప్రిన్సిపాల్ సరిత, కేజీబీవీలో స్పెషలాఫీసర్ కవిత, ఎమ్మార్సీలో ఎంఈవో రంగయ్యతోపాటు అన్ని కార్యాలయాల్లో అధికారులు జెండాలు ఆవిష్కరించారు. తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పూస మధు జెండా ఆవిష్కరించారు.

ఎగిరిన త్రివర్ణ పతాకం..

నల్లబెల్లి/నెక్కొండ/గీసుగొండ/దుగ్గొండి/సంగెం/పర్వతగిరి: నల్లబెల్లి తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ముప్పు కృష్ణ, మహాత్మాగాంధీ కాలనీలో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై గోవర్ధన్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో నర్సింహమూర్తి, బీఆర్ఎస్ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు బానోత్ సారంగపాణి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. నెక్కొండ తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రాజ్‌కుమార్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్, పోలీస్‌స్టేషన్‌లో సీఐ శ్రీనివాస్, ఎస్సై మహేందర్, నెక్కొండ సొసైటీ కార్యాలయంలో సొసైటీ చైర్మన్ మారం రాము, ఏవో ఆఫీస్‌లో ఏవో నాగరాజు, ఎమ్మార్సీలో ఎంఈవో రత్నమాలతోపాటు అన్ని ప్రభుత్వ, రాజకీయ పార్టీల కార్యాలయాల్లో అధికారులు, నాయకులు మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. గ్రేటర్ వరంగల్ 15, 16వ డివిజన్లతోపాటు గీసుగొండ మండలవ్యాప్తంగా వేడుకలు జరిగాయి. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రియాజుద్దీన్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో కృష్ణవేణి, పోలీస్ స్టేషన్‌లో సీఐ మహేందర్ జాతీయ జెండా ఎగురవేశారు. ధర్మారంలోని బీజేపీ జిల్లా కార్యాయలంలో జిల్లా అధ్యక్షుడు రవికుమార్ జెండా ఆవిష్కరించారు. దుగ్గొండి తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రవిచంద్రరెడ్డి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో లెక్కల అరుందతి, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై నీలోజు వెంకటేశ్వర్లు, పీహెచ్‌సీలో డాక్టర్ కిరణ్‌రాజ్, కార్యాలయాలు, పాఠశాలలు, యువజన సంఘాలు, కుల సంఘాలు, ఆటో యూనియన్ల ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు నిర్వహించారు. సంగెం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రాజ్‌కుమార్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో రవీందర్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై ఎల్.నరేశ్, ఏవో కార్యాలయంలో ఏవో యాకయ్యతోపాటు అన్ని కార్యాలయాల్లో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. పర్వతగిరి మండలంలో సీఐ రాజగోపాల్, తహసీల్దార్ వెంకటస్వామి, ఎంపీడీవో శంకర్‌నాయక్, ఎస్సై బోగం ప్రవీణ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వర్‌రావు వారివారి కార్యాలయాల్లో జాతీయ జెండా ఆవిష్కరించారు.

గిర్మాజీపేట: వరంగల్ చౌరస్తాలోని ఆర్యవైశ్య భవన్ కార్యాలయం వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడుతున్న మాజీ మేయర్ గుండా ప్రకాశ్‌రావు

వరంగల్ చౌరస్తా: తిరంగా ర్యాలీ నిర్వహిస్తున్న జిల్లా మార్వాడీ సమాజ్ ప్రతినిధులు

పోచమ్మమైదాన్: కాశీబుగ్గలో జెండా వందనం చేస్తున్న ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎర్రబెల్లి స్వర్ణ తదితరులు

బీజేపీలో వర్గ విభేదాలు

చెన్నారావుపేట, జనవరి 26: బీజేపీ మండల కమిటీలో వర్గ విభేదాలు జెండా వందనం సాక్షిగా బయటపడ్డాయి. ఆదివారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా మండలకేంద్రంలో బీజేపీ నాయకులు రెండుచోట్ల జెండాలు ఎగురవేశారు. నియోజకవర్గానికి చెందిన ఇద్దరు లీడర్లు తమ ప్రాబల్యాన్ని పెంచుకునే ప్రయత్నంలో మండలకేంద్రంలో ఎవరికి వారుగా రెండు మండల కార్యాలయాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా రెండుచోట్ల వేర్వేరుగా జెండాలు ఆవిష్కరించడంతో బీజేపీ కార్యకర్తలు అయోమయానికి గురయ్యారు.

2న విద్యార్థులకు టాలెంట్ టెస్ట్

పోచమ్మమైదాన్, జనవరి 26: వరంగల్ వాసవీకాలనీలోని ఇన్నర్‌వీల్ క్లబ్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 2న విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు క్లబ్ అధ్యక్షురాలు ఎన్.లావణ్య ఒక ప్రకటనలో తెలిపారు. వరంగల్, హనుమకొండ మండల్లాలోని ప్రభుత్వ ఇంగ్లిషు మీడియం పాఠశాలల్లో 8, 9, 10 తరగతి చదువుతున్న విద్యార్థులకు మాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, జీకేలో టాలెంట్ టెస్ట్ ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ నెల 28 వరకు పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. వివరాలకు 9849 987805, 8897552958 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

నీటి సంపులో పడి ఆరేళ్ల బాలుడి మృతి

శివ ఆదిత్య(ఫైల్)

గీసుగొండ, జనవరి 26: నీటి సంపులో పడి ఆరేళ్ల బాలుడు మృతి చెందిన ఘటన మండలంలోని శాయంపేట గ్రామంలో ఆదివారం జరిగింది. సీఐ మహేందర్ కథనం ప్రకారం.. శుభశ్రీ తన భర్త చనిపోవడంతో తల్లిగారి ఊరైన శాయంపేటలో ఉంటూ కూలీ పనులు చేస్తున్నది. మధ్యాహ్నం కుమారుడు శివ ఆదిత్య(6)కు ఆట వస్తువులు ఇచ్చి స్నానానికి వెళ్లింది. బయటకు వచ్చి చూసేసరికి కుమారుడు కనిపించకపోవడంతో చుట్టుపక్కల వెతికింది. ఈ క్రమంలో ఇంటి ఆవరణలో ఉన్న నీటి సంపులో కనిపించడంతో బయటకు తీయగా అప్పటికే మృతి చెంది ఉన్నాడు. శుభశ్రీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

ప్రతి అర్హుడికి పథకాలు అందించాలి: బీఆర్ఎస్

నర్సంపేట, జనవరి 26: ప్రతి అర్హుడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నామాల సత్యనారాయణ డిమాండ్ చేశారు. పట్టణంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు పథకాలను మండలంలో ఒక్క గ్రామంలో మాత్రమే ప్రారంభించడం ప్రజలను మరోసారి మోసం చేయడమేనని విమర్శించారు. అర్హులందరికీ పథకాలు అందించకుంటే అర్హులతో కలిసి ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఈర్ల నర్సింహరాములు, క్లస్టర్ ఇన్‌చార్జిలు మోతె పద్మనాభరెడ్డి, మచ్చిక నర్సయ్య గౌడ్, మోటూరి రవి, తాళ్లపెల్లి రాంప్రసాద్, కందుల రాజిరెడ్డి, కడారి కుమారస్వామి, భూక్యా వీరన్న, నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సత్యనారాయణ

జిల్లా ప్రజా పరిషత్, హనుమకొండ. టెండరు నోటీసు

ఆర్.సినెం.ఎ8/3938/2014 తేది.25.01.2025

ఇందుమూలముగా సమస్త ప్రజలకు మరియు వ్యాపారస్తులకు తెలియచేయునది ఏమనగా జిల్లా ప్రజాపరిషత్, హనుమకొండ ఆధీనములో గల ఈ క్రింద తెలుపబడిన షటరులను నెలసరి అద్దెపై (3) సంవత్సరముల కాలమునకు కేటాయించుటకు గాను టెండరులను ఆహ్వానించుచున్నాము.

1. హనుమకొండ -హైదరాబాద్ మెయిన్ రోడు సైడ్ షటర్ నెం.4,5,6 & 7 (సుబేదారీ పోస్ట్ ఆఫీసు పక్కన)
2. హనుమకొండ -హైదరాబాద్ మెయిన్ రోడు సైడ్ మొదటి అంతస్తులో (754.16 +732.11 Sft.) (సుబేదారీ పోస్ట్ ఆఫీసు పక్కన)
1. జాలైవాడ రోడు సైడ్ షటర్ నెం.1,2 & 3

టెండర్లు సమర్పించుటకు నిర్ణయించిన తేదీలు

1. టెండర్ దరఖాస్తు స్వీకరించుటకు ఆఖరు తేది.	: 01.02.2025 సా 5.00 గంటల వరకు
2. టెండర్ షెడ్యూలు పంపిణీ చేయు తేది.	: 04.02.2025 సా 5.00 గంటల వరకు
3. పూర్తి చేసిన టెండర్లను స్వీకరించుటకు ఆఖరు తేది.	: 06.02.2025 సా 5.00 గంటల వరకు
4. టెండర్ తెరుచుట & పరిశీలించుట తేది.	: 07 .02.2025 మ 3 .00 గంటలకు

ఇతర వివరములకు కార్యాలయ పని వేళలలో కార్యాలయం నందు సంప్రదించగలరు.

సం/- ముఖ్య కార్యనిర్వహణాధికారి
జిల్లా ప్రజాపరిషత్, హనుమకొండ.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME
I, VALUGUBELLY RANGA REDDY (New Name), R/o H.No. 1-165, Kammepalli Village, Narsampet Mandal, Warangal Dist, 506331. Telangana State, India,, Have Changed my name from VALGUBELLI RANGAREDDY (OLD NAME), To VALUGUBELLY RANGA REDDY (New Name) for all purposes.

CHANGE OF NAME
I, VALUGUBELLY SAR REDDY, s/o, VALUGUBELLY MALLA REDDY R/o H.No. 1-165, Kammepalli Village, Narsampet Mandal, Warangal